TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 232 | శుక్రవారం 14-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

# మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

## కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు






### ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి

### మైనార్టీల ప్రతిభా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్స్‌లెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

పేజి 2లో ▶

## వివాదానికి ఇక ముగింపు పలకండి..

### మాల్యా, ఎస్‌బీఐకు బాంబే హైకోర్టు సూచన



- మాల్యా--ఎస్‌బీఐ వివాదానికి ముగింపు పలకండి: బాంబే హైకోర్టు
- పదేళ్లుగా కొనసాగుతున్న ఆస్తుల వివాదం
- ఆచరణాత్మక పరిష్కారం దిశగా ముందుకెళ్లాలని సూచన
- ఈడీ జప్తు చేసిన ఆస్తులపై వివరాలు ఇవ్వాలని ఆదేశం
- మాల్యా కింగ్‌ఫిషర్ కోసం రూ.9,000 కోట్ల రుణం

2లో

## ఎర్రకోట బాంబు పేలుడు

## అల్-ఖైదా పనే..!



2లో

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన కళ్యాణలక్ష్మి

**పేదింటి పిల్లలకు శాపంగా మారిన కాంగ్రెస్ తీరు**



**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, సంక్షేమ పథకాల పట్ల అనుసరిస్తున్న దగాకోరు విధానాల వల్లే పేదింటి ఆడపిల్లలకు ఆసరాగా నిలిచే 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' పథకాలపై హైకోర్టుస్టే విధించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను రుజువు చేసిందని మండిపడ్డారు. పేజి 2లో ▶

# ఉచిత కుట్టుమిషన్లు..

## 15 నుంచి దరఖాస్తులు: మంత్రి పొన్నం



- బీసీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు
- ఆగస్టు 15 నుంచి దరఖాస్తులు
- సెప్టెంబర్ 15 వరకు గడువు
- 1.19 లక్షల కుట్టుమిషన్ల పంపిణీ
- 119 నియోజకవర్గాల్లో ఒక్కో చోట 1,000
- ఒక్కో మిషన్ విలువ రూ.12 వేలు
- 100% సబ్సిడీపై అందజేత
- స్వయం ఉపాధికి ప్రోత్సాహం

2లో

## కర్నూలులో జగన్ పర్యటన.. 38 కి.మీ దూరానికి 5 గంటలు!



కర్నూలు: వైకాపా అధ్యక్షుడు జగన్ కర్నూలు జిల్లా జైలు వద్దకు చేరుకున్నారు. జైలులో ఉన్న ఆ పార్టీకి చెందిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆయన పరామర్శించారు. పంచలింగాలలోని జిల్లా జైలు పరిసరాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వైకాపా కార్యకర్తలు వాటిని తోసుకుంటూ జైలు గేటు వరకు వెళ్లారు.

జగన్ పర్యటనలో ఎలాంటి రోడ్‌షోలకు కర్నూలు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి కర్నూలు జైలు వరకు 38 కి.మీ దూరం చేరుకోవడానికి జగన్ సుమారు 5 గంటల సమయం తీసుకున్నారు. వైకాపా కార్యకర్తలు భారీ ర్యాలీగా వచ్చి అడుగడుగునా పోలీసు ఆంక్షల్ని ఉల్లంఘించారు. బళ్లారి చౌరస్తాలో హైవేపై డీజే పెట్టి బైక్‌లతో హల్‌చల్ చేశారు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌జామ్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## తెలంగాణను దోచుకోవడంలో బిఆర్ఎస్‌తో పోటీ

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్ రావు
- యూనిటీమాల్ ఒప్పందాలపై విచారణ జరగాలని డిమాండ్



2లో



## సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళిక

- ఏనుగుల సంరక్షణతో పాటు జీవనోపాధి
- ఏనుగులతో పంటనష్టం, ప్రాణనష్టంపై ఆందోళన
- కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్

ఏనుగుల సంరక్షణతో పాటు ప్రజల ప్రాణాలు, జీవనోపాధి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. పేజి 2లో

## ఏనుగుల వల్ల జరిగే మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగాం: పవన్




- మానవ-ఏనుగు సంఘర్షణ మరణాలు 70% తగ్గింపు
- ఏనుగుల రిజర్వులు 26 నుంచి 33కు పెంపు
- 150 ఏనుగు కారిడార్లకు రక్షణ
- ఏపీలో 132--142 అడవి ఏనుగులు
- 4 కుంకీలతో ప్రత్యేక శిక్షణ కేంద్రం
- 50కి పైగా సంఘర్షణ నియంత్రణ ఆపరేషన్లు
- 7 వన్యప్రాణుల అంబులెన్స్‌లు ఏర్పాటు
- 200కు పైగా వన్యప్రాణుల రక్షణ
- ప్రజల భాగస్వామ్యంతో ఏనుగుల సంరక్షణ: పవన్

2లో

# సంపాదకీయం

## జెన్‌జీ: కొత్త తరమా, పాత చట్రమా?

'జెన్ జీ' అన్నది ఇప్పుడు నూతన ఉత్సాహాన్ని గుర్తుకు తెచ్చే పదం. ఈ 'జెన్ జీ' తరానికి ఇప్పుడో హీరో వర్షిప్ ఏర్పడింది. ఈ తరం ముందు తరాల్లా కాదనీ; భిన్నమైన ఆలోచనలతో ప్రతిదాన్నీ ప్రశ్నించే తరమనీ అంతా చెప్పుకుంటున్నారు. ప్రతి ఉద్యమం ఏదో ఒక తాత్కాలిక లక్ష్యంతోనే మొదలవుతుంది. కానీ అది వదిలివెళ్లే పాదముద్రలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. మన స్వాతంత్ర్యోద్యమం మొదలుకొని, చైనా సాంస్కృతిక విప్లవం దాకా ఎన్నో ఉద్యమాలు తాత్కాలిక విజయం కోసమే పని చేసినప్పటికీ, తదనంతరం ఆయా సమాజాల్లోని విలువలను ఎలా తలకిందులు చేశాయో చూశాం. ప్రతి ఉద్యమం తెచ్చే మార్పు ఆహ్వానించదగ్గదే. అయితే ఆ ఉద్యమం ప్రకటించిన భావనలు, విధానాలు, తీరుతెన్నులు... ప్రతి ఒక్కటీ సరైనదే అని మాత్రం చెప్పలేం. కార్పొరేట్ పరిభాషలో చెప్పాలంటే-- ప్రొడక్ట్ మంచిదే కావచ్చు, కానీ అది తయారు చేయడానికి వాడిన టెక్నాలజీ కలగజేసిన వాతావరణ కాలుష్యం, దాని పరిణామాలు కొంతకాలం తర్వాతే తెలుస్తాయి.

జెన్ జీ అన్నది నేటి యువతరానికి వాడుతున్న పర్యాయపదం. అంటే మానవ చరిత్రలో, పుట్టుకతోనే మొబైల్ ఫోన్స్, ఇంటర్నెట్, డిజిటల్ టెక్నాలజీని చూస్తూ వచ్చిన మొట్టమొదటి తరం. దీని ముందుతరం 'మిలీనియల్స్' (1981--96 మధ్యలో పుట్టినవాళ్లు). 'అనలాగ్', 'డిజిటల్' తరాన్ని ఒకేసారి చూస్తూ దానిని 'అడాప్ట్' చేసుకున్న మొదటి తరం ఈ మిలీనియల్స్. వీళ్లను సాధారణంగా 'అడాప్టబిలిటీ'కి ప్రతీకలుగా చూస్తారు. అంటే ఏ కొత్త మార్పుకైనా సులువుగా మారిపోతారు అని.

ఇంతకు ముందు కూడా యువతరాలు సమాజాన్ని ప్రశ్నించి ఉద్యమాలు చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. 'నవనిర్మాణ్ ఆందోళన్' అని గుజరాత్‌లో 1974లో హాస్టల్ మెస్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం చివరకు అక్కడి ముఖ్యమంత్రి రాజీనామాకు దారితీసింది. తమాషాగా అదే రాజకీయ నాయకుడు చిమన్‌భాయ్ పటేల్ సొంత పార్టీని స్థాపించి (కిసాన్ మజ్దూర్ లోక్ పక్ష్) 1975 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేశారు, ఆపై 1990లో మళ్లీ గుజరాత్ ముఖ్యమంత్రిగా తిరిగి వచ్చారు. అది వేరే సంగతి. తెలంగాణ ఉద్యమాన్ని దగ్గరుండి నడిపింది అప్పటి యువతరమైన విద్యార్థులే. రోహిత్ వేముల మరణాన్ని నిరసిస్తూ నడిచింది అప్పటి తరం విద్యార్థులే. ఇలా చరిత్ర చూస్తే, ప్రతి తరమూ తమ కాలంలో ఏవో ఉద్యమాలు చేసి సంచలనాలు సృష్టించినదే. ఆ యువత తర్వాత ఎదిగి మళ్లీ అవే సామాజిక దురాచారాలను వెంటవేసుకునే తరాల్లో కలిసిపోయింది. ఇది చరిత్ర చెప్పిన నిజం.

కాబట్టి ప్రస్తుతం 'జెన్ జీ'కి ఒక అసాధారణమైన హీరో వర్షిప్ కట్టబెట్టే ముందు ఆలోచించాల్సింది ఏమంటే-- ఈ తరం ఏ విలువలను ముందుకు తీసుకెళ్లగలుగుతుంది అన్నది. ఈ జెన్ జీ ఇంటికెళ్లాక మళ్లీ అదే 'ఎండోగమీ'లో పడిపోయి ఎవరి కులాల పిల్లలను వాళ్లు పెళ్లి చేసుకుని, తర్వాత ఆ కులాల్లోనే పిల్లల్ని కని, కంటిన్యూ చేయడమే జరుగుతుంది. ఇక్కడ సమస్య ఏమిటంటే-- 'జెన్ జీ' అనేది ఒక హోమోజీనస్ గుంపు కాదు. దీనికి ఒక ఐడెంటిటీని ఆపాదించలేం. ఇది నిర్ద్వంద్వంగా 'హెటిరోజీనస్ గ్రూప్' (విభిన్నతల సమూహం). ఈ ఉద్యమంలో సినిమా పాటలకు డాన్సులు వేస్తూ, చప్పట్లు కొడుతూ నాట్యాలు చేసే యువతను చూసినప్పుడు ఇది సమస్యపై తీవ్రంగా పోరాడే గుంపులా గాక, తమకుండే మూక బలాన్ని ఎంజాయ్ చేసే గుంపులా మాత్రమే కనిపించింది. ఆ వినోదం వాళ్లను ఒకటి చేసింది, వాళ్లంతా కలిసి ఒక సమస్యను ఎదుర్కొన్నారు. అది సంతోషదాయకమైన విషయం. కానీ ప్రతి ఉద్యమమూ ఒక దుఃఖ సన్నివేశం నుంచి పుడుతుంది. ఉద్యమ క్రమంలో ఆ భావావేశాన్ని వెనక్కు నెట్టివేయడం 'జెన్ జీ' ఏ కాదు, అది ఎవరు చేసినా అసంబద్ధమే.ఒక మూర్ఖత్వాన్ని

## ఎర్రకోట బాంబు పేలుడు

# అల్–ఖైదా పనే..!

మొదటిపేజీ తరువాయి
దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద గతేడాది నవంబరులో జరిగిన పేలుడుకు అల్–ఖైదా అనుబంధ సంస్థ కారణమని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ధ్రువీకరించింది. ఈ దాడితో 'అల్–ఖైదా ఇన్ ది ఇండియన్ సబ్‌కాంటినెంట్ 'కు సంబంధం ఉందని పేర్కొంది. ఈ మేరకు దీనిపై నివేదిక విడుదల చేసింది. ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.
శిర్డీ సాయిపై దుష్ప్రచార వీడియోల వివాదం..
ఏక్యూఐఎస్ గతంలో చిన్న బృందంగా ఉండేదని.. ప్రస్తుతం ప్రాంతీయ ఉగ్రవాద సంస్థగా రూపాంతరం చెందుతోందని ఐరాస భద్రతా మండలి తన నివేదికలో తెలిపింది. అల్–ఖైదా, ఐసిస్ సంస్థలు రసాయన, జీవ ఆయుధాల తయారీపై చాలాకాలంగా ఆసక్తి చూపుతున్నాయని పేర్కొంది. భారతదేశ సరిహద్దుల్లో ఉన్న బంగ్లాదేశ్‌ను స్థావరం చేసుకొని, అక్కడ తమ ముఠాలను బలోపేతం చేయడానికి ూౌుxూ తీవ్రంగా ప్రయత్నిస్తోంది వెల్లడించింది.

## సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి
విశాఖలో జరిగిన ప్రపంచ ఏనుగుల దినోత్సవం–2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. మానవ–ఏనుగు మధ్య ఘర్షణలు తీవ్రమైన సమస్యగా మారాయన్నారు. దీనికి తాత్కాలిక చర్యలకంటే శాస్త్రీయ పరిశోధన ఆధారిత సమగ్ర ప్రణాళిక అవసరమని తెలిపారు. ఏనుగుల సంరక్షణలో పురోగతి సాధించినప్పటికీ పంట నష్టం, ప్రాణనష్టం, అలాగే ఏనుగుల మృతి వంటి ఘటనలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళికను రూపొందించిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందిస్తూ బందీ ఏనుగుల డీఎన్ఏ డేటాబేస్‌తో పాటు ఏనుగుల కదలికలను పర్యవేక్షించే 'గజ సూచన' యాప్‌ను వినియోగిస్తున్నామని తెలిపారు. ఘర్షణలను తగ్గించడంలో ఏనుగుల ప్రవర్తనపై అధ్యయనానికి ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏనుగుల మృతిని నివారించేందుకు రైల్వే శాఖతో సమన్వయంగా ప్రమాదకర ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఫెన్సింగ్, హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. విద్యుత్ లైన్ల కారణంగా జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. సిక్కిం, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో మూడు కొత్త ఏనుగు రిజర్వులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఘర్షణలకు ఒకే విధమైన పరిష్కారం ఉండదని, ప్రాంతాలవారీగా కారణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక చర్యలకు పరిమితం కాకుండా ముందస్తు అంచనా ఆధారిత వ్యవస్థ అవసరమని చెప్పుకొచ్చారు. వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సేకరించిన డేటా ఆధారంగా ప్రమాద ప్రాంతాలను గుర్తిస్తున్నామని కేంద్ర మంత్రి అన్నారు. రాష్ట్రాల మధ్య అనుభవాలను పంచుకోవడం ద్వారా మరింత సమర్థవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయన్నారు. ఏనుగుల సంరక్షణ, ఘర్షణల నివారణ కోసం రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధుల ద్వారా శాస్త్రీయ చర్యలను విస్తృత స్థాయిలో అమలు చేయవచ్చన్నారు. ఏనుగులు, ప్రజల ప్రాణాలు, జీవనోపాధి రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని, కేంద్ర–రాష్ట్ర సమన్వయంతోనే దీర్ఘకాలిక పరిష్కారాలు సాధ్యమవుతాయని కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పేర్కొన్నారు.

# ఉచిత కుట్టుమిషన్లు..

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని పొన్నం చెప్పారు.
బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందిస్తామని.. వారిని కేవలం లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో దాని విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## తెలంగాణను దోచుకోవడంలో

# బిఆర్ఎస్‌తో పోటీ

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణెలినికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు.
హైదరాబాద్‌లో
భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని ఆయన పేర్కొన్నారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు. యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా–ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు.

# వివాదానికి ఇక ముగింపు పలకండి..

మొదటిపేజీ తరువాయి
పరారీలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా, బ్యాంకుల మధ్య ఆస్తుల వివాదానికి ఇక స్వస్తి పలకాలని బాంబే హైకోర్టు సూచించింది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఈ వ్యవహారాన్ని ఓ ముగింపునకు తీసుకురావాలని తెలిపింది. ఈ వివాదాన్ని ఇలాగే కొనసాగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్టియం తన ఆస్తులను వినియోగించుకునేందుకు ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు ఇచ్చిన అనుమతిని తప్పుబడుతూ విజయ్ మాల్యా 2020లో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను జస్టిస్ మిలింద్ జాదవ్ విచారించారు. ఈడీ జప్తు చేసిన ఆస్తుల ప్రస్తుత పరిస్థితి, దర్యాప్తు పురోగతిపై వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇంకా దీనిని పట్టుకుని కూర్చోకుండా ముందుకు సాగాలని జడ్జి స్పష్టం చేశారు. ఇరుపక్షాలు కూర్చుని ఆచరణాత్మకమైన పరిష్కారం వైపు అడుగులు వేయాలని సూచించారు.
కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం పలు బ్యాంకుల నుంచి మాల్యా దాదాపు రూ.9,000 కోట్ల రుణం తీసుకున్నారు. ఆ రుణాలను చెల్లించకపోవడంతో ఆయనపై కేసులు నమోదయ్యాయి. 2016 మార్చిలో ఆయన భారత్ నుంచి విదేశాలకు పరారయ్యారు. దీంతో 2019లో ఆయన్ను "పరారైన ఆర్థిక నేరస్థుడి"(టబస్త్రఙఅజవ వఔశీఅశీఎఱఛ శీటటవఅవతీ)గా ప్రకటించారు. చట్ట ప్రకారం మాల్యా ఆస్తులను జప్తు చేసి రుణాల రికవరీకి చర్యలు చేపట్టారు. దీంతో ఆయన హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించడాన్ని, 2018 ఎఫ్ఈఓ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును తన పిటిషన్లలో ప్రశ్నించారు. ఈ రెండు పిటిషన్లను విచారించాలంటే.. మాల్యా తొలుత భారత న్యాయవ్యవస్థ పరిధిలోకి రావాలని కోర్టు సూచించింది. అయితే, బ్రిటన్ కోర్టుల ఆంక్షల కారణంగా మాల్యా భారత్‌కు ఎప్పుడు వస్తారో చెప్పలేమని ఆయన తరఫు న్యాయవాది తెలిపారు. మరోవైపు, మాల్యాను భారత్‌కు అప్పగించేందుకు వీలుగా బ్రిటన్‌తో కేంద్రం సంప్రదింపులు కొనసాగిస్తోంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన కళ్యాణలక్ష్మి

మొదటిపేజీ తరువాయి
పేద వర్గాలకు ఈ పథకాల ఫలాలు అందకూడదనే దుర్బుద్ధితో, నిధులను ఎగ్గొట్టే కుట్రతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కోర్టు వ్యవహారాల్లో అలసత్వం వహించిందని విమర్శించారు. హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేస్తామని గతంలో అడ్వొకేట్ జనరల్ స్పష్టం చేసినప్పటికీ, న్యాయస్థానం పలుమార్లు అవకాశం ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం బాధ్యతారాహిత్యానికి ప్రత్యక్ష నిదర్శనమని ధ్వజమెత్తారు. గత ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు ఆర్థిక సాయంతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని రంగుల హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత తులం బంగారం ఇవ్వకపోగా పథకాన్ని కూడా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాదరణ పొందిన పథకాలను పూర్తిగా రూపుమాపే కుట్రలో భాగంగానే ప్రభుత్వం ఇలాంటి నాటకాలకు తెరలేపుతోందని దుయ్యబట్టారు. 2014 నుంచి బీఆర్ఎస్ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,
మైనారిటీ, ఈబీసీ వర్గాలకు రూ. 13 వేల కోట్లకు పైగా వెచ్చించి లక్షలాది మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచామని పేర్కొన్నారు. ?ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తును వీడి, వచ్చే విచారణ గడువైన సెప్టెంబరు 9 లోగా ఉన్నత న్యాయస్థానంలో బలమైన కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే చట్టసభల ద్వారా ప్రత్యేక చట్టబద్ధత కల్పించి స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్దిదారులకు వెంటనే నిధులు విడుదలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలోనూ, చట్టసభల్లోనూ పోరాడుతుందని హెచ్చరించారు.

## రాజధానికి రాజమార్గం

# సీడ్ యాక్సెస్



మొదటిపేజీ తరువాయి
అమరావతి, మంగళగిరి–తాడేపల్లి, గుంటూరు, విజయవాడ కార్పొరేషన్లు రాజధాని పరిధిలోనే ఉంటాయని వివరించారు.

**కేంద్రానికి ధన్యవాదాలు**

190 కిలోమీటర్ల అవుటర్, 96 కిలోమీటర్ల ఇన్నర్ రింగురోడ్లను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. 2028 నాటికి దేశం మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. సింధూ నాగరికత తరహాలోనే నగరంలో సీడ్ యాక్సెస్ రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. రాజధాని ఆర్థిక రాజధానిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.

**స్వర్ణాంధ్ర సాధన సంకల్పం**

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా మార్చాలన్నది తమ సంకల్పమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలంతా దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేలా ఆలోచనలు చేయాలని సూచించారు. ప్రతీ ఇల్లు, వాణిజ్య సంస్థ పైనా జాతీయ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో తిరంగా ర్యాలీలను ప్రజా ఉద్యమంగా నిర్వహించాలని కోరారు.

**భవన సముదాయం పరిశీలన**

సభ అనంతరం రాయపూడి వద్ద నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాన్ని మంత్రి పొంగూరు నారాయణ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి పరిశీలించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రజలంతా తమ వంతు కృషి చేయాలని, రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

## ఏనుగుల వల్ల జరిగే మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగాం: పవన్

మొదటిపేజీ తరువాయి
విశాఖపట్నం: ఏనుగులు.. అడవుల సంరక్షణ, జీవవైవిధ్యానికి కాపలాదారులు, దేశ వారసత్వానికి ప్రతీకలు అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలోని గురువారం ఏర్పాటు చేసిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు.
"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగింది. 150 ఏనుగుల కారిడార్లు గుర్తించి రక్షణ కల్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 132–142 అడవి ఏనుగులు ఉన్నాయి. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో మానవ–ఏనుగు సంఘర్షణ సమస్యను పరిష్కరించేందుకు కర్ణాటకతో కలిసి చర్యలు చేపట్టాం. కర్ణాటక నుంచి నాలుగు కుంకీలను తీసుకువచ్చి ముసలివాగులో ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేశాం. కుంకీల సహాయంతో 50కి పైగా సంఘర్షణ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి, ఏనుగుల వల్ల జరిగే మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగాం. రాష్ట్ర ప్రభుత్వం 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలు, ఏడు వన్యప్రాణుల అంబులెన్స్‌లను ఏర్పాటుచేసింది. వీటిద్వారా 200కు పైగా వన్యప్రాణులను రక్షించగా, 30కుపైగా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించారు. ఏనుగుల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో కూడిన ఉద్యమంగా మారాలి" పవన్ పిలుపునిచ్చారు.

## మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

మొదటిపేజీ తరువాయి
అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.
విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.
సందర్భంగా తాను అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. సర్ పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. 'గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి' అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల పేరుతో సైబర్ మోసాలు ఇద్దరు అరెస్ట్

- రూ.15 లక్షల వరకు మోసాలు.. 28కిపైగా కేసులు
- మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, నగదు స్వాధీనం

చందుర్తి మండలం ఆగస్టు 13 (ప్రజాదివాస్)
పోలీసు అధికారుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు అంతర్‌జిల్లా సైబర్ నేరగాళ్లను చందుర్తి పోలీసులు అరెస్ట్ చేసినట్లు వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, రూ.18 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.అరెస్టైన వారిలో నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన కిలుకాని సాయిచంద్ (30), సూర్యాపేటకు చెందిన కట్కూరి శరత్‌కుమార్ (31) ఉన్నారు. వీరు గూగుల్, టెలిగ్రామ్ ద్వారా మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్స్‌ఫర్ సెంటర్ల ఫోన్ నంబర్లను సేకరించి, తాము పోలీసు అధికారులమని చెప్పి నిర్వాహకులను నమ్మించేవారని డీఎస్పీ తెలిపారు.అత్యవసర వైద్య ఖర్చుల పేరుతో డబ్బులు అవసరమని చెప్పి బాధితుల నుంచి ఆన్‌లైన్ ద్వారా నగదు బదిలీ చేయించేవారని చెప్పారు. ముందుగా పెట్రోల్ బంక్ సిబ్బంది ఫోన్ నంబర్లను సేకరించి, వాటినే డబ్బులు పంపే ఖాతాలుగా వినియోగించేవారని వివరించారు.ఇటీవల చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసి, తాము చందుర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిగా పరిచయం చేసుకుని, ఆసుపత్రి ఖర్చుల కోసం అత్యవసరంగా రూ.70 వేలు అవసరమని నమ్మించారు. నిందితులు ఇచ్చిన నంబర్‌కు పెంటయ్య డబ్బులు పంపించగా, అనంతరం ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,



జిల్లా ఎస్పీ ఆదేశాలపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 28కిపైగా కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు.ఈ కేసును ఛేదించిన చందుర్తి సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, ఆర్ఎస్ఐ జునైద్‌తో పాటు సిబ్బంది అనిల్, గంగారెడ్డిలను డీఎస్పీ శ్రీనివాసులు అభినందించారు.

# సాంకేతిక పరిజ్ఞానంతోనే రైతు ఆదాయం పెరుగుతుంది: 'ఆత్మా' చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి

- రైతుల సంపద పెంపే మా ప్రధాన లక్ష్యం: ఆత్మా డివిజన్ సమావేశంలో చైర్మన్ ముకుందరెడ్డి
- రైతులకు నూతన సాగు పద్ధతులు చేరువ చేయాలి
- వేములవాడలో 'ఆత్మా' కమిటీ సమావేశం: వ్యవసాయాభివృద్ధిపై చైర్మన్ దిశానిర్దేశం





వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 13
వేములవాడ ఏడీఏ (ూణూ) కార్యాలయంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ూువీూ) వేములవాడ డివిజన్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆత్మా కమిటీ చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేసి, వారి ఆదాయాన్ని పెంచడమే తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేసి రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో కొత్త వ్యవసాయ సాంకేతిక నిర్వహణ పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. పంటల దిగుబడిని పెంచుతూ, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించే దిశగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఆధునిక సాగు పద్ధతులను సకాలంలో అందించడంలో ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి కోరారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల ద్వారా కూడా రైతులకు అదనపు రాబడి మార్గాలు చూపి, వారి సంపదను మెరుగుపరచడమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారిణి సౌజన్య, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు మరియు ఆత్మా డైరెక్టర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దు కుట్రను అడ్డుకోవాలి: మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

- జీఆర్ఎంబీ ఎజెండా నుంచి ప్రాజెక్టుల రద్దు అంశాన్ని తొలగించాలి: వినోద్ కుమార్
- తెలంగాణ ప్రాజెక్టులపై బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనం ఎందుకు: మాజీ ఎంపీ బోయినపల్లి
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో గళమెత్తాలి: ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

ఎల్లారెడ్డిపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 13
తెలంగాణ ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు సంబంధించిన అంశాన్ని ఈ నెల 18న జరగనున్న గోదావరి నదీ యాజమాన్య బోర్డు (+=వీడీ) 18వ సమావేశ ఎజెండా నుంచి వెంటనే తొలగించాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నివాసంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని కోరడం, దాన్ని +=వీడీ ఎజెండాలో చేర్చడం తీవ్ర ఆందోళనకరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాధించిన చట్టబద్ధమైన అనుమతులను రద్దు చేస్తే రాష్ట్రంలో సాగునీటి రంగానికి, రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనం వహించడం సరికాదని, తక్షణమే ప్రధాని మోదీని కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు.బీఆర్ఎస్ సమావేశాన్ని బహిష్కరించాలని డిమాండ్ చేస్తోందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రాజెక్టుల రద్దు అంశాన్ని ఎజెండా నుంచి తొలగించాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు. 18వ తేదీలోగా ఆ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, కిషన్, జక్కుల నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా బీజేపీ తిరంగా బైక్ ర్యాలీ

- దేశభక్తి సందేశంతో జాతీయ జెండాల ప్రదర్శన బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 13
80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ నాయకత్వంలో మండల పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కొడిముంజ, శభాష్‌పల్లి, చింతలఠాణ గ్రామాల మీదుగా నంది కమాన్ చౌరస్తా వరకు సాగింది.ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలతో దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,





యువతలో జాతీయ భావాలను పెంపొందించడం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేయడం, దేశ సమైక్యతను చాటిచెప్పడం కోసం తిరంగా యాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతపల్లి వెంకటేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల రాజవ్వ, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్, తిప్పరవేణి రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్, ఆరేపల్లి ఉపసర్పంచ్ సిల్వేని ప్రశాంత్, మండల కార్యదర్శులు సంజీవ్ రెడ్డి, బూర శేఖర్, సీనియర్ నాయకులు సురువు వెంకట్, కొమిరె అంజన్న, చల్ల నర్సయ్య, పోచంపల్లి భాను, నర్సింగోజు శంకర్, పెరంగని మల్లేశం, గుగ్గిళ్ళ చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు చింతకుంట నర్సయ్య, కంసాని రాము, తుమ్మల సాయిర్నాథ్, గాండ్ల తిరుపతి, ఎడ్ల హరీష్, నాయకులు గొడుగు మహేష్, ముధం శ్రీనివాస్, మామిండ్ల రాములు, దామోదర్ రెడ్డి, మర్రిపెద్ది వికాస్, మధు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసంలోనైనా రాజన్న భక్తులకు దర్శనం కల్పించాలి: బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 13
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనుల పేరుతో గత 9 నెలలుగా భక్తులకు స్వామివారి దర్శనాన్ని పరిమితం చేయడం వల్ల వారి మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రావణమాసంలోనైనా భక్తులందరికీ రాజన్న దర్శన భాగ్యం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్‌కు గురువారం బీజేపీ బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, గత తొమ్మిది నెలలుగా రాజన్న దర్శనం కోసం ఎదురుచూస్తున్న భక్తులకు ఇకపై ఎలాంటి జాప్యం చేయకుండా ఈ పవిత్ర శ్రావణమాసంలోనే స్వామివారి దర్శనానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ, భక్తుల ఆధ్యాత్మిక భావోద్వేగాలను, విశ్వాసాలను దృష్టిలో ఉంచుకుని దర్శనానికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.అభివృద్ధి పనులకు భక్తులు ఎప్పుడూ సహకరిస్తారని, కానీ అభివృద్ధి పేరుతో వారి మనోభావాలు దెబ్బతినకుండా ప్రభుత్వం, ఆలయ అధికారులు తక్షణమే స్పందించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. శ్రావణమాసం అత్యంత పవిత్రమైనదని, ఈ సమయంలో రాజన్నను దర్శించుకోవాలని లక్షలాది మంది భక్తులు ఆరాటపడుతుంటారని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాలను గౌరవించి వెంటనే దర్శన ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల తహసిల్దార్‌కు మెమొరండం సమర్పణ ....

వీర్నపల్లి ఆగస్టు 13 ప్రజా దివాస్
విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి యు ఎస్ పి సి రాష్ట్ర కమిటీ నాలుగు దశల పోరాటంలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల కమిటీ మండల తహసిల్దార్ మెమొరండాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో ఉన్నటువంటి సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ తక్షణమే పి ఆర్ సి ,పెండింగ్లో ఉన్న డి ఎ లను మంజూరు చేయాలని,కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి నాయకులు జి. తిరుపతి జాదవ్,పొన్నం శ్రీనివాస్ తుకారాం, కృష్ణవేణి,రవి, మోయినొద్దిన్,రమేష్, సిరియా, రజితదేవి, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ.....



వీర్నపల్లి ఆగస్టు 13 ప్రజా దివాస్
వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు రూ.30వేల విలువైన స్పోర్ట్స్ డ్రెస్ ను గ్రామ ఉప సర్పంచ్ న్యాత మోహన్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకునేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీ కి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, సోషల్ ఆడిటర్ గుండెల్లి రాజు, ఎస్డీసీ సభ్యులు గుంటుకు నరేందర్, ఉపాధ్యాయులు బలరాం, రవి, మంజుల, శ్రీనివాస్, కవిత, కార్తీక్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన



- మహాత్మ జ్యోతి బాపులే పాఠశాల అధ్యాపక బృందం

ముస్తాబాద్/ ఆగస్టు13 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణం చెందినటువంటి క్రీశేకాటు వెంకటేష్ గారి కుటుంబాన్ని పరామర్శించి మేమున్నామంటూ గుండె ధైర్యం చెప్పారు, చిన్నవయసులోనే తల్లి తండ్రిని కోల్పోయిన ధైర్యంగా ఉండాలని చెప్పారు,వెంకటేష్ యొక్క ఇద్దరు కూతుర్లు సౌమ్య, రమ్య ఇద్దరు చదువుతున్నటువంటి మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ సుస్మిత మరియు సహచర బృందం తమ వంతు సహాయంగా 15000/- రూపాయలు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్, వార్డుమెంబర్ జంగరాజు, గీస శంకర్, చికోటి మహేష్, బిక్షపతి, నీరటి బాలయ్య, గీస శ్రీనివాస్, నర్సిములు పాల్గొన్నారు,

# మధ్య మానేరు నిండుకుండ.. నిలిచిపోయిన రైల్వే ట్రాక్ పనులు!

- వచ్చే ఏడాదైనా నెరవేరుతుందా ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ..!

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 13



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మధ్య మానేరు జలాశయం నిండుకుండలా మారడంతో, ప్రాజెక్టు పక్కనే ఉన్న పాత కొడుముంజ గ్రామం వద్ద చేపడుతున్న రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. జలాశయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో, పాత కొడుముంజ ప్రాంతంలో ట్రాక్ పనులు జరుగుతున్న స్థలంలో నీరు చేరింది. దీంతో నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయక తప్పలేదని సిబ్బంది అంటున్నారు. జలాశయం నుంచి కొంతవరకు నీటిని కిందకు విడుదల చేసిన తర్వాతే మళ్లీ రైల్వే ట్రాక్ పనులు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన రైలు మార్గం సాకారం కావాలంటే ఈ ట్రాక్ నిర్మాణం పూర్తి కావడం అత్యంత కీలకమని, వర్షపు నీరు తగ్గుముఖం పట్టి త్వరలోనే పనులు పునఃప్రారంభం కావాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్

- ఎమ్మెల్యేలను తిరగనివ్వం: ఎస్ఎఫ్ఐ హెచ్చరిక
- స్కాలర్‌షిప్‌లు బిక్ష కాదు, విద్యార్థుల హక్కు

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 13
పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.10,814 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు సర్టిఫికెట్లు పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థులకు బిక్ష కాదని, అది వారి హక్కని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలను తిరగనివ్వబోమని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సరిపడా తరగతి గదులు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూములను ఖాళీ చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో బీసీ మహిళా కళాశాల హాస్టల్, ఎస్టీ బాలుర హాస్టల్ ఏర్పాటు చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత భవనాలు



నిర్మించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఎంఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, జిల్లా నాయకులు సాయిరాం, రషీద్, విజయ్, బాలాజీ, ఆదిత్య, రేహాన్, మానస, అఖిల, ప్రియాంక, ప్రవళికతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహర్షి విద్యార్థుల జయభేరి..

- రాష్ట్ర స్థాయికి సుబ్రతో ఫుట్‌బాల్ కప్ లో ఎంపిక..!
- క్రీడా స్ఫూర్తితోనే ఉజ్వల భవిష్యత్తు: కరస్పాండెంట్ బూర శ్రీనివాస్..
- ఘన విజయం సాధించిన మహర్షి పాఠశాల ఫుట్‌బాల్ జట్టును అభినందించిన ప్రిన్సిపల్ శ్వేత..

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 13
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన జిల్లాస్థాయి సుబ్రతో కప్ అండర్-17 ఫుట్‌బాల్ పోటీలలో మహర్షి హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అసమానమైన బాల్ కంట్రోల్, పాసింగ్ స్కిల్స్ మరియు అంకితభావంతో ప్రత్యర్థులను ఎదుర్కొంటూ మహర్షి విద్యార్థులు అజేయంగా నిలిచి మొదటి స్థానాన్ని కైవసం



చేసుకున్నారు. ఈ ఘన విజయం ద్వారా వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లా క్రీడా చరిత్రలో పాఠశాల పేరును మరోసారి సువర్ణాక్షరాలతో లిఖించారు. మైదానంలో చెమటోడ్చి, కఠిన శ్రమకోర్చి ప్రాక్టీస్ చేసిన విద్యార్థుల ప్రతిభే ఈ అద్భుత విజయానికి కారణమని పాఠశాల కరస్పాండెంట్ బూర శ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్వేత కొనియాడారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థి సర్వముఖ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, క్రీడలు నాయకత్వ లక్షణాలను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఫుట్‌బాల్ జట్టు ఆటగాళ్లను పాఠశాల కరస్పాండెంట్ బూర శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్వేత, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ జోగినపల్లి రవీందర్ రావు, డేవిడ్, అజయ్, సాయి కుమార్ మరియు పాఠశాల పీఈటీ అశోక్ కుమార్ ఘనంగా అభినందించారు. విద్యార్థులకు నిరంతరం తర్ఫీదునిచ్చి విజయపథంలో నడిపించిన పీఈటీ అశోక్ కుమార్ కృషిని వారు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ ఇదే జోరును కొనసాగించి, మహర్షి పాఠశాలకు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఉద్యమకారులను, కళాకారులను గుర్తించి గౌరవించాలి: టీయూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పోశెట్టి

- స్వాతంత్ర్య దినోత్సవాన ఉద్యమ కళాకారులకు సన్మానం చేయాలి
- సెప్టెంబర్ 17 లోగా రూ. 25 వేల పెన్షన్, 250 గజాల స్థలం ఇవ్వాలి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
- సాంస్కృతిక సారథిలో 1000 మంది కళాకారులకు ఉపాధి కల్పించాలి: కళాతపస్వి యెల్ల పోశెట్టి

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 13
ఉద్యమకారులను, కళాకారులను ప్రభుత్వం తగిన రీతిలో గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఖఖీ) కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కోరారు. గురువారం వేములవాడలోని టీయూఎఫ్ ప్రధాన కార్యాలయంలో వ్యవస్థాపకులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో ధూమ్ దాం ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలు, వంటా-వార్పుల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన కళాకారులను, ఉద్యమకారులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 15న 33 జిల్లాల్లోని అన్ని మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వారిని సత్కరించాలని కోరారు. అలాగే, తెలంగాణ ఉద్యమకారుల కేకే కమిటీ కాలయాపన చేయకుండా సెప్టెంబర్ 17 లోపు అర్హులైన ప్రతి కళాకారునికి, ఉద్యమకారునికి రూ. 25,000 పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. సాంస్కృతిక సారథిలో 1000 మంది నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు




కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ బొడ్డు రాములు, దక్షిణ తెలంగాణ కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వారాల దేవయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాగల సుధాకర్, మనువాడ దేవయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- వీర్నాపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఖుర్రాజ వినతి



వీర్నపల్లి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 13
ఉపాధ్యాయులు, విద్యారంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (ఖుర్రాజ) ఆధ్వర్యంలో వీర్నపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (ఖుర్రాజ) నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మింగడంలో ఇబ్బందితో బాధపడుతున్న 40 ఏళ్ల వ్యక్తికి అరుదైన చికిత్స..

**– యశోద వైద్యుల ఆధునిక పి.ఓ.ఈ.ఎం. విధానం విజయవంతం**

ప్రజాదివాస్

అన్నం, నీరు మింగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న 40 ఏళ్ల వ్యక్తికి అరుదైన, అధునాతన వైద్య విధానమైన పెరొరల్ ఎండోస్కోపిక్ మయోటమీ (పి.ఓ.ఈ.ఎం.) చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు యశోద హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. కామారెడ్డి యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు చికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా సదరు రోగి ఆహారం, నీరు మింగడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైద్యులు తెలిపారు. తిన్న ఆహారం సరిగ్గా కిందికి వెళ్లకపోవడం, నీరు మింగడంలో కూడా ఇబ్బందులు తలెత్తడం వంటి లక్షణాలతో ఆసుపత్రిని సంప్రదించినట్లు చెప్పారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం సమస్యను గుర్తించి, ఆధునిక ఎండోస్కోపిక్ విధానమైన పి.ఓ.ఈ.ఎం. ద్వారా చికిత్స అందించినట్లు వివరించారు. పెరొరల్ ఎండోస్కోపిక్ మయోటమీ విధానంలో పెద్దగా కోతలు పెట్టకుండా ఎండోస్కోపీ ద్వారా అవసరమైన ప్రాంతానికి చేరుకుని, ఆహారం కిందికి వెళ్లేందుకు అడ్డంకిగా మారుతున్న కండరాలను సడలించే విధంగా చికిత్స నిర్వహిస్తారు. తద్వారా రోగికి మింగడంలో ఉన్న ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. సాధారణ శస్త్రచికిత్సా విధానాలతో పోలిస్తే పి.ఓ.ఈ.ఎం. చికిత్సలో శరీరంపై గాయం తక్కువగా ఉండటంతో పాటు, కోలుకునే సమయం కూడా తక్కువగా ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. సరైన రోగ నిర్ధారణ, నిపుణుల పర్యవేక్షణతో ఈ విధానం ద్వారా మింగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులకు మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌కు చెందిన డా. బి. శృతి సాగర్, ఎం.డి., డి.ఎం. (గ్యాస్ట్రో), కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వెల్లడించారు. డా. శృతి సాగర్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారని తెలిపారు. డయాగ్నస్టిక్, థెరప్యూటిక్ ఎండోస్కోపీ, కొలనోస్కోపీ, మ్యానోమెట్రీతో పాటు అధునాతన ఎండోస్కోపీ విధానాలైన ఈ.ఆర్.సి.పి., ఈ.యు.ఎస్. వంటి చికిత్సా విధానాల్లో ఆమెకు




ప్రత్యేక నైపుణ్యం ఉందని వివరించారు. అలాగే హెపటోబిలియరీ, ప్యాంక్రియాటిక్ వ్యాధులకు సంబంధించిన చికిత్సలోనూ ఆమె ప్రత్యేక అనుభవం కలిగి ఉన్నారని వైద్యులు తెలిపారు. కామారెడ్డి ప్రాంతంలోనే అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల క్లిష్టమైన గ్యాస్ట్రో ఎంటరాలజీ సమస్యలకు చికిత్స కోసం ప్రతిసారీ హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి, స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా యశోద మెడికల్ సెంటర్ పనిచేస్తోందని వైద్యులు వెల్లడించారు. పి.ఓ.ఈ.ఎం. వంటి ఆధునిక చికిత్సా విధానాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# లంచం తీసుకుంటూ గిరిధావర్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత..



జగిత్యాల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 13

ఏసీబీ డీఎస్పీ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీర్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి నిర్వహించారు. ఓ బాధితురాలి నుంచి రూ.30 వేల లంచం తీసుకుంటున్న గిరిధావర్ రాహుల్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై ఏసీబీ అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు. కాగా, ఆర్ఐ రాహుల్ గతంలో కథలాపూర్ ఆర్ఐ1 గా విధులు నిర్వహించగా సర్టిఫికెట్ల జారీలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడంతో బీర్పూర్ కు బదిలీ చేశారు.

# విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన: రైతుకు గౌరవమివ్వడమే ప్రతి ఒక్కరి బాధ్యత




రుద్రంగి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 13

విద్యార్థులకు చిన్ననాటి నుంచే వ్యవసాయం ప్రాముఖ్యతను, రైతు పడే కష్టాన్ని తెలియజేసేందుకు రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రత్యేక క్షేత్ర పర్యటన నిర్వహించింది. పాఠశాలకు చెందిన 7వ, 8వ తరగతి విద్యార్థులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు రుద్రంగిలోని స్థానిక రైతుల వద్దకు వెళ్లి, పంటల సాగు విధానం, వ్యవసాయంలో ఎదురయ్యే కష్టనష్టాల గురించి నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా సేద్యపు పొలంలోకి దిగి వరినారు నాట్లు వేశారు.

**రైతే దేశానికి వెన్నుముక: ప్రిన్సిపాల్ హరీనాథ్ రాజ్**

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హరీనాథ్ రాజ్ మాట్లాడుతూ, దేశానికి వెన్నుముక రైతు అని, ప్రతీ పౌరుడు రైతును గౌరవించడం బాధ్యతగా భావించాలని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు, కానీ ఆ అన్నాన్ని మనకు అందించే రైతు ఆ బ్రహ్మ కన్నా గొప్పవాడని విద్యార్థులకు తెలియజేశారు. పుస్తకాల్లో చదువుకోవడమే కాకుండా, ప్రత్యక్షంగా పొలంలోకి దిగి రైతు కష్టాన్ని తెలుసుకోవడం విద్యార్థులలో మానవీయ విలువలను, కష్టపడే తత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ క్షేత్ర పర్యటన విద్యార్థులకు కొత్త అనుభూతిని అందించడమే కాకుండా, అన్నదాత ప్రాముఖ్యతను గుర్తుచేసిందని పలువురు ప్రశంసించారు.

# సీపీఐ ప్రచార జాత, పాదయాత్రలో భాగంగా రేపు కామారెడ్డిలో భారీ బహిరంగ సభ..

ప్రజాదివాస్

సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత, పాదయాత్ర గురువారం భిక్కనూరు మండలంలోని కంచర్ల, పెద్ద మల్లారెడ్డి గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలని, పెట్రోల్, గ్యాస్ ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగాలకు అప్పగించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరారు. ఎల్ఐసీ, బ్యాంకింగ్, రవాణా వంటి కీలక రంగాలను ప్రైవేటీకరణ చేయడం వల్ల సామాన్య ప్రజలపై భారం పడుతోందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు సకాలంలో ఎరువులు అందక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పశ్య పద్మ




పేర్కొన్నారు. ఒకవైపు అంబానీ, అదానీ వంటి బడా పారిశ్రామికవేత్తల ఆస్తులు రోజురోజుకూ పెరుగుతుంటే, మరోవైపు పేదలు, కార్మికులు, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికుల పని గంటలను 10 గంటలకు పెంచే నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ వంటి చట్టాలను బలహీనపరిచే చర్యలను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఉపాధి అవకాశాలు లేక యువత, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు మహిళా రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు కామారెడ్డిలో భారీ బహిరంగ సభ సీపీఐ ప్రచార జాత, పాదయాత్రలో భాగంగా శుక్రవారం కామారెడ్డిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పశ్య పద్మ పిలుపునిచ్చారు. గ్రామస్థాయి రైతులు, కార్మికులు, ప్రజలు, సీపీఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్, జిల్లా నాయకులు దేవయ్య, ప్రవీణ్, సిద్ధిరాములు, ఎల్లయ్య, రాజమణి, జంపయ్య, రేణుక, శారద, రాజమల్లు, నరసయ్య, రాజ్యం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇంటర్‌లో సత్తా చాటిన కామారెడ్డి విద్యార్థులు..

ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణంలోని సాందీపని కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను హైదరాబాద్‌లోని బంజారా కొమురం భీం భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఇంటర్మీడియట్ బైపీసీ ప్రథమ సంవత్సరంలో సాందీపని కళాశాలకు చెందిన ఐమాన్ మసీర 440 మార్కులకు గాను 439 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. అత్యుత్తమ మార్కులతో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న ఐమాన్ మసీరను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అభినందించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో సాందీపని కళాశాలకు చెందిన ఆస్మా జబీన్ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి విశేష ప్రతిభను కనబరిచారు. ఇద్దరు విద్యార్థుల ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం వారిని ఘనంగా సత్కరించడంతో పాటు ప్రోత్సాహకంగా ల్యాప్‌టాప్‌లను అందజేసింది. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయాలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించడంతో సాందీపని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత్వానికి




నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచిన ఐమాన్ మసీర, ఆస్మా జబీన్‌లను పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, కళాశాల యాజమాన్యం, పట్టణ అధ్యక్షులు ఐరెని సందీప్ అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి కామారెడ్డి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట మండలం వట్టిమల్ల /ప్రజాదివాస్ ఆగస్టు 13



కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి, తండాలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులతో కలిసి సంప్రదాయ తీజ్ ఉత్సవాల్లో పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.. వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో టెక్నికల్ నిపుణుల మృతి

ప్రజాదివాస్

గీసుకొండ మండలంలోని కాకతీయ టెక్స్ టైల్ లో బుధవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్తో ఇద్దరు నిపుణులు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. గణేశా ఏకోపేట్ కంపెనీలో షార్ట్ సర్క్యూట్ తో బాయిలర్ పేలినట్లు సమాచారం. ప్రమాద సమయంలో లెఫ్ట్ లో చిక్కుకున్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన సాంకేతిక నిపుణులు అభిలాష్ (30) సూర్య ప్రకాష్ (31) మృతి చెందారు. గీసుకొండ పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపడుతున్నారు.



## వెల్గటూర్ మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా : బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపతి జనార్ధన్

ప్రజాదివాస్





జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలోని బిజెపి శ్రేణులు"హర్ గర్ తీరాంగ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ హాజరు అయినారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మనదేశంలో ప్రతి ఇంటి పైన మన జాతీయ జెండా ఎగురవేయాలని అన్నారు మండల కేంద్రంలో ద్విచక్ర వాహన ర్యాలీ తీయడం ముఖ్య ఉద్దేశం సమానత్వంతో గౌరవంగా జీవించాలని అన్నారు అనంతరం బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపతి జనార్ధన్ మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు జాతీయ రాష్ట్ర మరియు జిల్లా పార్టీల ఆదేశాల మేరకు బుధవారం హర్ గర్ తిరంగా అభియాన్ 2026"లో "హర్ గర్ తీరంగ బైక్ ర్యాలీ"నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ధర్మపురి అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, ఎండోమెంట్ ధార్మిక సి ఓ కన్వీనర్ కాళోకోట రాజు సీనియర్ నాయకులు పారువెల్లి జీవన్ రావు, సంఘ వెంకటగిరి, దశముఖి శివన్న, శాతర్ల సుమన్, గరుడ చక్రపాణి, శ్యాంసుందర్, చల్ల శ్రీనివాస్, కాశ నరేష్ చారి, మోకనపల్లి నరేష్, బోడ కుంటి రమేష్, బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి దుబ్బాక సాగర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు దుంపేట కిరణ్, హర్గర్ తిరంగా మండల ఇన్చార్జి కొల్లూరి జితేందర్, మండల పార్టీ కోశాధికారి పతిపాక సత్తయ్య, గట్ల రాజేందర్, బండమీది రమేష్, వేముల పరమేష్, గాడి పెల్లి నరేష్, భాస్కర్, వెంకటేష్, ఆడెపు శ్రీధర్, బిసవేని హరీష్ గౌడ్, శేఖర్, కారు కురి చేందు, బియ్యాల రాజయ్య, మండల కార్యవర్గ సభ్యులు రామగిరి రాజు, చల్ల శ్రీనివాస్, వేల్పుల బాపు తాళ్ళ కొత్తపేట ఉప సర్పంచ్ రంగు శ్రీకాంత్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది : మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్

- వెల్గటూర్‌లో 80 మంది లబ్ధిదారులకు రూ.25.56 లక్షల సి ఏం ఆర్ ఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాదివాస్



ప్రతి పేద కుటుంబాలకు మన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ అన్నారు గురువారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైనారు ఈ సందర్భంగా 80 మంది లబ్ధిదారులకు రూ.25.56 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యం, వైద్య చికిత్స తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి

- తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేకూరేలా చర్యలు
- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి
- ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచాలి
- నెల రోజుల్లో తెలుగు, ఇంగ్లీష్, గణితంలో స్పష్టమైన పురోగతి కనిపించాలి

ప్రజాదివాస్

సుజాతనగర్ ఆగస్ట్ 13: సింగభూపాలెం, వేపలగడ్డ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ, విద్యా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగభూపాలెం చెరువును సందర్శించిన కలెక్టర్ నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించారు. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 19 అడుగులు కాగా, ప్రస్తుతం 14.5 అడుగుల నీరు ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ చెరువు ద్వారా సుమారు 2,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని, పెసర, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాత అంజనాపురం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కూరగాయ పంటలు, పెసర, పత్తి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కాకరకాయ, సొరకాయ తదితర కూరగాయల సాగును పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు.ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వాటి ప్రభావం పంటల సాగుపై పడే అవకాశం తదితర అంశాలను రైతులకు వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగు చేపట్టకుండా తక్కువ నీటితో సాగు చేయగల పెసర వంటి ఆరుతడి పంటలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటలను చేపట్టాలని సూచించారు. సింగభూపాలెం గ్రామంలో సుమారు 600 ఎకరాల్లో కూరగాయలు, 300 ఎకరాల్లో పెసర సాగు జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. ఈ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి వనరులకు తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి అవసరాలను కాపాడుతూ వున్న నీటిని పొదుపు చెయ్యాలన్నారు.అనంతరం సింగభూపాలెం గ్రామంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులతో పాటు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపడుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి దశలో గ్రామానికి మొత్తం 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 100 శాతం ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తయిందని, 11 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. నిర్మాణం పూర్తయిన లబ్ధిదారు మిరియాల అరుణ ఇంటిని పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కోసం జరుగుతున్న సర్వేను పరిశీలించారు. దరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క ఆర్థిక పరిస్థితి కుటుంబ పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో మొత్తం 220 దరఖాస్తులు అందగా ఇప్పటి వరకు 92 దరఖాస్తుల సర్వే పూర్తయిందని, ఇందులో 61 పూరి గుడిసెలకు సంబంధించిన సర్వే పూర్తయిందని అధికారులు వివరించారు. మొత్తం దరఖాస్తుల్లో 10 దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేలో పూర్తి పారదర్శకత పాటిస్తూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు రెండో విడత ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం సింగభూపాలెం గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద రూ.49 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సంప్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు 60 శాతం మేర తాగునీటి సరఫరా జరుగుతోందని, ప్రతి ఇంటికి 100 శాతం సురక్షితమైన తాగునీరు అందించేందుకు సంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. గ్రామంలో రోజుకు సుమారు 2 లక్షల లీటర్ల తాగునీరు అవసరమవుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సంప్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు కూడా ముందస్తు ప్రణాళికతో తాగునీటి కనెక్షన్లు కల్పించాలని ఆదేశించారు.అనంతరం




గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరో తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలు, బోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్ పఠన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల పఠన సామర్థ్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని ఆదేశించారు. తాను మరో నెల రోజుల్లో తిరిగి పాఠశాలను సందర్శిస్తానని, అప్పటికి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, గణితంలో స్పష్టమైన పురోగతి సాధించేలా చర్యలుబ తీసుకోవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అనంతరం వేపలగడ్డ గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను పరిశీలించి విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజూ అవసరమయ్యే బియ్యం, ఇతర సరుకుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వసతి గృహ పరిసరాలు, పరిశు భ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏవోలు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సర్వే బృందాల సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ, డీఏలు వెంటనే ప్రకటించాలి టీపీటీఎఫ్..

ప్రజాదివాస్

పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, ఆరు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయడంతో పాటు 317 జీవోతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపాలని కోరారు.కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలపై నిర్వహించిన కార్యక్రమంలో చింతల లింగం మాట్లాడారు. యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న నాలుగు దశల ఉద్యమ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ఆగస్టు 12, 13 తేదీల్లో మండల తహసీల్దార్లకు సమస్యల పరిష్కారం కోరుతూ మెమోరాండాలు సమర్పించాలని, ఆగస్టు 21న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 29న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమాలు చేపడితేనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని చింతల లింగం అన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ సమస్యలను ఉద్యమాల ద్వారానే సాధించుకోగలమని పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 190 జీవోను అమలు చేసి 317 జీవో కారణంగా ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వీలైనంత త్వరగా వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు సాధ్యమైనంత త్వరగా హెల్త్



కార్డులు జారీ చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తృప్తి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అంజయ్య, గాంధారి మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏడాది నిండని పసికందులాంటి కార్పొరేషన్ ను చిదిమేయకండి

**- కొత్తగూడెం కార్పొరేషన్ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కు అర్హత సాధించిపెట్టా**
**- డిపిఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తాం**
**- విమర్శల నివృత్తికే ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశం**
**- రూ.9.60 కోట్ల అవినీతి ప్రచారం అబద్ధం**
**- అబద్దపు ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు సృష్టించొద్దు**
**- అవినీతి అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు**
**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

ప్రజాదివాస్
కొత్తగూడెం:అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నిధులు వెచ్చించి పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఆయా పనులకు సంబంధించిన డిపిఆర్ తయారీ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు మంజూరు కానున్నాయని, పనుల అంచనాల ప్రకారమే కేంద్ర గ్రాంట్లు, రాష్ట్ర వాటా మరియు బ్యాంకుల రుణాల ద్వారా నిధుల సమీకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా లక్ష కోట్ల కేంద్ర సహాయంతోపాటు 25 శాతం కేంద్రం, 25 శాతం రాష్ట్రం, 50 శాతం బ్యాంకు రుణం ఉంటుందని, ఇందులో భాగమైన 26 మున్సిపాలిటీల్లో ఖమ్మం కార్పొరేషన్‌కు రూ.2,670 కోట్ల రుణం వస్తుండగా, కొత్తగూడెం కార్పొరేషన్‌కు రూ.600 కోట్ల రుణం అడిగామని వివరించారు. అభివృద్ధి పనుల నిధులపై కాకుండా కేవలం ‘వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక టెండర్’కు సంబంధించి కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని మండిపడ్డారు. రూ.600 కోట్ల అంచనా పనులకు 1.6 శాతం చొప్పున డిపిఆర్ టెండర్ ఒప్పందం కుదిరితే, అందులో ఏకంగా రూ.9.60 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో నల్గొండలో 1.6 శాతం, మహబూబ్‌నగర్‌లో రూ.1,000 కోట్ల పనులకు 1.5 శాతంతో ఇలాగే డిపిఆర్ ఒప్పందాలు కుదిరాయని గుర్తుచేశారు. ఇతర పట్టణాలు, మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానంలో టెండర్లు జారీ అయినప్పుడు లేని అవినీతి కేవలం కొత్తగూడెంలోనే ఎలా జరుగుతుందని, అక్కడ కూడా అవినీతి జరిగినట్లేనా అని నిలదీశారు. ఆరు నెలల పసిపిల్ల లాంటి కొత్తగూడెం కార్పొరేషన్‌ను పురిటిలోనే చంపాలని కుట్రలు చేస్తున్నారని, అసలు నిధులే విడుదల కాకుండా డిపిఆర్ ఫీజులో కోట్ల రూపాయల అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలన్నారు. కొందరు పనిగట్టుకొని ప్రజల్లో అపోహలు సృష్టించారని, ప్రజల్లో ఉన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేయడానికి ఆఫ్‌లైన్ డిపిఆర్ విధానాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. డిపిఆర్ శాతాన్ని 0.5 శాతానికి లేదా మరింత తగ్గించే సామర్థ్యం ఉన్నవారు ఆన్‌లైన్ టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.



చుంచుపల్లి ఉమ్మడి పంచాయతీ 45 ఏళ్లుగా సీపీఐ అధీనంలోనే ఉందని, ప్రజాదరణ లేకపోతే తాము ఎన్నికల్లో గెలుస్తామా అని ప్రశ్నించారు. గతంలో ప్రపంచ బ్యాంకు రుణం (టీఎండీపీ) విధానాన్ని వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు లేదా అధికారులు ఎవరైనా తప్పులకు పాల్పడినా, పేదలను మోసం చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని, అనవసర ఆరోపణలు చేస్తే వెంటాడతామని హెచ్చరించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా సంస్థలు, క్రీడా ప్రాంగణాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన వివరించారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు ఎండి యూసుఫ్, మునిగడప వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరావు, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, గడ్డం శాంతిప్రియ, గడ్డం వెంకటేశ్వర్రావు, నామా కీర్తి, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, ధనలక్ష్మి, దుర్గయ్య, కళావతి, శ్యామల, మంద నాగమణి, మద్దాల హరిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారాయి ముడి సరుకుతో ఇద్దరి అరెస్ట్..

**-220 కిలోల నల్లబెల్లం, 64 కిలోల పట్టిక, కారు స్వాధీనం**



ప్రజాదివాస్
నాటు సారాయి తయారీకి వినియోగించే ముడి సరుకును అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరిని కామారెడ్డి ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మొత్తం 220 కిలోల నల్లబెల్లం, 64 కిలోల పట్టికతో పాటు ఒక ఇండికా కారును స్వాధీనం చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సిరిసిల్ల రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఓ కారును తనిఖీ చేయగా అందులో 60 కిలోల నల్లబెల్లం, 10 కిలోల పట్టిక లభించాయి.దీంతో కారులో ఉన్న వీర్నపల్లి గ్రామానికి చెందిన భూక్య గంగను అధికారులు అరెస్టు చేసి, అతని వద్ద ఉన్న ఇండికా కారు నంబర్ ఏ.పి. 28 సి.డి. 3397ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడి వాంగ్మూలం ఆధారంగా కామారెడ్డి గిరిజన మార్కెట్‌లోని కృష్ణకుమార్ మార్కెట్లో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. అక్కడ మరో 160 కిలోల నల్లబెల్లం, 54 కిలోల పట్టిక లభించడంతో కృష్ణకుమార్‌ను కూడా అరెస్టు చేశారు. రెండు చోట్ల జరిగిన తనిఖీల్లో కలిపి మొత్తం 220 కిలోల నల్లబెల్లం, 64 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డీపీఈఓ బి. ముకుంద రెడ్డి మాట్లాడుతూ నాటు సారాయి తయారీకి ఉపయోగించే ముడి సరుకును నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నాటు సారాయి తయారీ, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, ఎస్ఐ విక్రమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జాన్, కానిస్టేబుళ్లు గౌరీ, పవన్ కుమార్, రాజు బాబు, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో డీజిల్ ఘూటు!







**- 70 వేల కుంభకోణం వెలుగులోకిరానుందా**
**- ప్రైవేటు వాహనాల పేరుతో దందా**
**- ఏడాది గడవక ముందే అవినీతి మరకలు!**
**- పెట్రోల్ బంక్ రిజిస్టర్లలో తేదీల మాయాజాలం**
**- లీటర్లు, బండి నంబర్లు గాల్లోనే**
**-తప్పు కప్పిపుచ్చేందుకు సూపర్‌వైజర్లపై ఒత్తిడి**
**- లాగ్ బుక్స్ చూపించకుండా కమిషనర్ దాటవేత ధోరణిపై మీడియా, ప్రజల ఆగ్రహం**

ప్రజాదివాస్
అశ్వారావుపేట పాలన సులభతరం అవుతుందని, ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన అశ్వారావుపేట మున్సిపాలిటీలో ప్రజల ఆశలు అడియాసలవుతున్నాయి. కొత్తగా ఏర్పడి, ఎన్నికలు జరిగి కనీసం ఏడాది కూడా పూర్తికాకముందే అశ్వారావుపేట మున్సిపాలిటీ అవినీతికి నిలయంగా మారిందనే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా బయటపడిన డీజిల్ స్కామ్ పురపాలక వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.ప్రైవేటు వాహనానికి మున్సిపల్ బిల్లుల ఖర్చు!మున్సిపాలిటీకి సంబంధం లేని ఓ ప్రైవేటు ఇసుక ట్రాక్టర్ పేరుతో భారీగా డీజిల్ బిల్లులు పొందుపరిచి, ఆ సొమ్మును మున్సిపాలిటీ లెక్కల్లో చూపించారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. సుమారు 60వేల నుండి 70వేల రూపాయల వరకు కేవలం ఒకే నెలలో ఈ డీజిల్ గోల్‌మాల్ జరిగినట్లు తెలుస్తోంది.అయితే, ఈ వ్యవహారంలో లెక్కలు తేడా రావడంతో.. సదరు బిల్లుల మొత్తాన్ని సూపర్‌వైజర్లే భరించాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో ఈ భాగోతం కాస్తా బయటకు పొక్కినట్లు తెలుస్తుంది.పెట్రోల్ బంక్ రికార్డుల్లో తీవ్ర వ్యత్యాసాలు! అనుమానం వచ్చిన మీడియా ప్రతినిధులు సదరు పెట్రోల్ బంకు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించగా దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.మామూలు రిజిస్టరా మాయా బజారా ప్రస్తుతం నడుస్తున్న నెలకు మాత్రమే అన్ని వివరాలు నమోదు చేశారని, పాత రికార్డుల్లో అంతా శూన్యంగా కనిపిస్తుందని, గత నెలల రిజిస్టర్లను పరిశీలిస్తే కేవలం తేదీ, రుసుము మాత్రమే రాశారు తప్ప, ఏ వాహనం (బండి నంబరు) వచ్చిందో, ఎన్ని లీటర్ల డీజిల్ పట్టిందో కనీస వివరాలు లేవని, నిబంధనల ప్రకారం నమోదు చేయకుండా, అందిన కాడికి దండుకుంటూ ప్రజాధనాన్ని నీళ్లలా ఖర్చు చేశారనే ఆరోపణలకు ఈ రికార్డులే నిదర్శనంగా నిలుస్తున్నాయని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.మా దగ్గర అంతా కరెక్టే'.. కానీ ఆధారాలు ఏవి ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్‌ను విలేకరులు వివరణ కోరగా అలాంటి కుంభకోణం ఏమీ జరగలేదని మా దగ్గర రికార్డులన్నీ భద్రంగా ఉన్నాయని బదులిచ్చారు. అయితే, ఆధారాలు చూపించాలని లాగ్ బుక్స్ గానీ, రసీదులు గానీ అడిగితే కమిషనర్ సమాధానాలు దాటవేయడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఎల్లవేళలా కార్యాలయంలోనే ఉండాల్సిన లాగ్ బుక్స్ అందుబాటులో లేవని, సూపర్‌వైజర్లు విధుల్లో ఉన్నారని, వారు వచ్చాక అడిగి చెప్తానని కమిషనర్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని కమిషనర్, ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండానే ఈ స్థాయి దందా జరుగుతోందా లేక అందరి పాత్ర ఉండి నాటకాలాడుతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
సమగ్ర విచారణకు పట్టుబడుతున్న ప్రజలు! ఒక్క నెలలోనే మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి ఎలాంటి ఆధారాలు లేకుండా నమోదు చేసిన రిజిస్టర్లలో ఇంకెన్ని లక్షల రూపాయల కుంభకోణాలు జరిగాయోనని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గ సభ్యులకు, అధికారులకు తెలిసే జరుగుతుందా లేదా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారా అనేది తేలాల్సి ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అశ్వారావుపేట మున్సిపాలిటీ డీజిల్ రికార్డులపై, నిధుల వినియోగంపై ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఏజెన్సీ జర్నలిస్ట్ లకు ప్రత్యేక జి ఓ ద్వారా ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ....**




ప్రజాదివాస్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 90 శాతానికి పైగా ఏజెన్సీ ప్రాంతం. జిల్లాలో 1,225 మంది జర్నలిస్ట్ లు వివిధ సంస్థలకు చెందిన పత్రికలు, ఛానల్స్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ చట్టాల పేరుతో జిల్లాలో పనిచేసే జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం జర్నలిస్ట్ ల కనీస హక్కును హరించినట్లు అవుతుంది.ఈ మేరకు జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ మొబగాపు ఆనంద్ కుమార్, సంయుక్త కన్వీనర్ తోకల నాగేశ్వరావు, కో - కన్వీనర్ కే. దామోదర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఏజెన్సీ జర్నలిస్ట్ లను ప్రభుత్వం అందించే ఇందిరమ్మ గృహాలు 2 దీఎఖ, 3దీఎఖ పథకాల్లో చేర్చాలని,. ఏజెన్సీ చట్టం అని వాయుదా వేయకుండా, దీనికోసం ప్రత్యేక జి ఓ తీసుకురావాలని వినతిపత్రంలో కోరారు.అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్ట్ లు అందరికి 5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ మరియు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందేలా హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని,60 సంవత్సరాలు దాటిన సీనియర్ జర్నలిస్ట్ లకు నెలకు రు. 10,000 పెన్షన్ అందజేయాలని,జర్నలిస్ట్ లు విధినిర్వహణలో మరణిస్తే, వారి కుటుంబానికి రు. 25 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేయాలని జర్నలిస్ట్ లపై దాడులు జరిగితే, పోలీస్ స్టేషన్లో వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని,ప్రతి మండల హెడ్ క్వార్టర్స్ లో ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం నిర్మించాలని,చిన్న పత్రికలు, వెబ్ పోర్టల్ లకు కూడా గవర్నమెంట్ యాడ్స్ ఇవ్వాలని కోరారు .



# సినిమాల్లో అవకాశాలు రావని భయపడ్డా: సమంత

నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు."మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను" అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు. ఆ ధోరణిని తీసివేయాలనుకుంటున్నా. హీరోయిన్స్ కూడా అన్ని చేయగలరని నిరూపించాలని అనుకుంటున్నా. సినిమాలో దెబ్బలు తింటూ, ఫైట్స్ చేయడం నాకెంతో ఉత్సాహాన్నిస్తుంది" అని పేర్కొన్నారు.




# మీర్జాపూర్ మూవీ ట్రైలర్ రిలీజ్..

యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఓటీటీలో పాపులారిటీ సొంతం చేసుకున్న 'మీర్జాపూర్' . ఇప్పుడు సినిమాగా రానున్న విషయం తెలిసిందే. 'మీర్జాపూర్ ది మూవీ' పేరుతో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా నిర్మాత ఫర్హాన్ అక్తర్ మాట్లాడుతూ.. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఆదరణ వల్లే దీన్ని సినిమాగా రూపొందించాలనే ఆలోచన వచ్చినట్లు స్పష్టం చేశారు. "2018లో మొదటి సీజన్ విడుదలైనప్పటి నుంచే ప్రేక్షకులు దీనికి ఎంతో మద్దతుగా నిలిచారు. అమెజాన్ ప్రైమ్ దీనిని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్ళింది. నేను ఎక్కడికి వెళ్లినా 'మీర్జాపూర్' కొత్త సీజన్ ఎప్పుడు వస్తుందని అందరూ నన్ను అడిగేవారు. సినిమా ప్రకటన వచ్చిన తర్వాత కూడా విడుదల తేదీ గురించి ఆరా తీశారు. నిజానికి అభిమానుల కోరిక మేరకే ఈ సినిమాను తీసుకొస్తున్నాం. పాత తారాగణంతో పాటు కొత్త నటీనటులతో కలిసి దీనిని రూపొందించినందుకు చాలా సంతోషంగా ఉంది" అని తెలిపారు.

# అందమైన జ్ఞాపకాల్ని అందించే చిత్రమిది: సూర్య



"విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా అందరికీ అందమైన జ్ఞాపకాల్ని అందిస్తుంది" అన్నారు కథానాయకుడు సూర్య. ఆయన.. మమితా బైజు జంటగా నటించిన ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. రాధిక శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఈ నెల 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు కేఎల్ నారాయణ, వై.రవిశంకర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హీరో సూర్య మాట్లాడుతూ.. "తెలుగు ప్రేక్షకులతో 28ఏళ్ల అనుబంధం నాది. మీ వల్లే నేనిక్కడున్నా.. నా అగరం ఫౌండేషన్ ఉంది. దర్శకుడు వెంకీ, నిర్మాత వంశీ వల్లే ఇంత అందమైన చిత్రం సాధ్యమైంది. కచ్చితంగా ఇది అందరికీ నచ్చుతుంది. దీనితో ప్రతిఒక్కరూ ప్రేమలో పడతారు. త్రివిక్రమ్ ఆశీర్వాదంతో ఈ సినిమా మొదలైంది. ఇది క్లాప్ కొట్టిన రోజు నుంచి ఇప్పటిదాకా దీనికి ఆయనెంతో అండగా నిలిచారు. ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. దీనికోసం వెంకీతో పాటు చిత్ర బృందమంతా ఎంతో కష్టపడింది. ఒకప్పుడు 'గజిని'లో సంజయ్ రామస్వామిగా నన్ను మీరెంతో ఇష్టపడ్డారు.. ప్రేమించారు. ఇప్పుడు మళ్లీ సంజయ్ విశ్వనాథ్‌గా మీ ముందుకొస్తున్నా. అప్పటి ఆ ఎనర్జీని.. మ్యాజిక్‌ని ఈ సినిమాతో మళ్లీ పునరావృతం చేయాలని మా దర్శక నిర్మాతలు ప్రయత్నించారు" అన్నారు."ఈ చిత్రం ప్రతిఒక్కరికీ ఓ సంతృప్తినిస్తుంది. ఇది కేవలం సూర్య అభిమానులకు మాత్రమే కాదు.. వాళ్ల కుటుంబాలకు కూడా. దీన్ని తెరపై చూస్తున్నంత సేపూ అందరి ముఖాలపై ఓ చిన్న చిరునవ్వు కనిపిస్తూనే ఉంటుంది" అన్నారు దర్శకుడు వెంకీ అట్లూరి. ఈ కార్యక్రమంలో మమితా బైజు, రాధిక, నాగవంశీ, విజయ్ బిన్ని, హైపర్ ఆది, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీకు అభిమానులు వద్దా.. జాన్వీకపూర్ పిటిషన్‌పై హైకోర్టు



ఢిల్లీ: నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో ఉన్న ఆమె ఫ్యాన్ క్లబ్‌లు, అభిమానుల పేజీలపై పూర్తిస్థాయిలో నిషేధం విధించేందుకు కోర్టు నిరాకరించింది. జాన్వీపై అభ్యంతరకర వ్యాఖ్యలు, విమర్శలతో పాటు, డీప్‌ఫేక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి అశ్లీల కంటెంట్ తయారు చేస్తున్నారని ఆమె తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటికి సంబంధించిన కొన్ని ఫ్యాన్ పేజీ లింక్‌లతో పాటు 4000 వెబ్‌సైట్ లింక్‌లను కూడా కోర్టుకు సమర్పించారు.దీనిపై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విమర్శలు, ఆన్‌లైన్ దూషణలు ప్రజా జీవితంలో భాగమైపోయాయని పేర్కొంటూ .. ఆమెకు సంబంధించిన అన్ని అభిమాన సంఘాలపై నిషేధం విధించడానికి ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. "అశ్లీలత, తీవ్రమైన అభ్యంతరకర కంటెంట్ ఉంటే చర్యలు తీసుకోవచ్చు. కానీ అన్ని ఫ్యాన్ క్లబ్‌లను ఎలా మూసివేయగలం?" అని ప్రశ్నించింది. అన్ని ఫ్యాన్ పేజీలు తప్పుగా ప్రవర్తించడం లేదని, కొన్ని కేవలం అభిమానంతోనే క్రియేట్ చేసి ఉండొచ్చని కోర్టు అభిప్రాయపడింది. ఈ సందర్భంగా 'మీకు అభిమానులు వద్దా?' అని ప్రశ్నించిన కోర్టు.. ఫ్యాన్ పేజీలన్నింటినీ చట్టవిరుద్ధమైనవిగా పరిగణించలేమని స్పష్టం చేసింది.

# చర్చనీయాంశమైన పోస్టులు.. డిలీట్ చేసిన త్రిష!




కొన్ని రోజులుగా నటి త్రిష పేరు నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఇటీవల డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ కూడా పరోక్షంగా ఆమెపై కామెంట్స్ చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో త్రిష పంచుకున్న ఇన్‌స్టా పోస్టులు వైరల్‌గా మారాయి. అయితే.. కొన్ని గంటల్లోనే అవి కనిపించకుండా పోవడం గమనార్హం.ఎవరి పేరును ప్రస్తావించకుండా త్రిష తన ఇన్‌స్టా స్టోరీలో పోస్టులు పెట్టారు. తన అమ్మమ్మ 98వ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫొటోలతో పాటు ఆమె మూడు కొటేషన్స్‌ను షేర్ చేశారు. 'ఈ వయసులో ఇలాంటి నాటకీయత సిగ్గుచేటు. వెళ్లి కొంత డబ్బు సంపాదించి, ప్రశాంతతను కనుక్కోండి', 'ఒకప్పుడు మీరు ప్రార్థించిన జీవితం ఇప్పుడు మీకు లభించడం ఎంత అదృష్టమో' అని వరుస పోస్ట్‌లు పెట్టారు. అయితే ఇవి 24 గంటలు కూడా కాకముందే కనిపించకపోవడం గమనార్హం. దీంతో ఆమె డిలీట్ చేశారా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు ఇక మరోవైపు, త్రిషను ఎప్పుడు ఉప ముఖ్యమంత్రిని చేస్తారని అన్నాడీఎంకే మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఉదయకుమార్ వ్యాఖ్యలను ఖండిస్తూ మదురైవ్యాప్తంగా త్రిష వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు, అభిమానులు చైన్నైలో పోస్టర్లు అంటించారు.